# ఖరీఫ్ పంటల కోత సమయములో అంచనా ధరలు 2017-18

శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల, తిరుపతి, ఇన్స్టిట్యూట్ అఫ్ అగ్రిబిజినెస్ మేనేజమేంట్ వారి ఆధ్వర్యములో నడుస్తున్న అగ్రికల్చరల్ మార్కెట్ ఇంటలిజెన్స్ సెంటర్ (అమిక్) ఈ క్రింది పంటలకు అంచనా ధరలు విడుదల చేచారు దీని ప్రకారం.

**మొక్కజొన్న ధర రాబోవు మూడు నెలలో క్వింటాలుకు రూ. 1350- నుండి 1450/- వరకు ఉండవచ్చును**

భారత దేశంలో మొక్కజొన్న ఉత్పత్తి 2006-07 సంవత్సరం లో 15.1 మిలియస్ టన్నులు ఉండగా అది 2016-17 నాటికీ దీని ఉత్పత్తి 26.26 మిలియస్ టన్నులకు పెరిగింది. మన దేశంలో మొక్కజొన్న విస్తీర్ణం 2017-18 సంవత్సరంలో 78.66 లక్షలు హెక్టార్లుగా, ఆంధ్ర ప్రదేశ్ లో గత సంవత్సరం కన్నా చాల కొద్దిగా పెరిగింది. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని నిజామాబాదు మార్కెట్ యందు గత 16 సంవత్సరాల మోడల్ ధరలు విశ్లేషణ మరియు మార్కెట్ సర్వే ప్రకారం రాభోవు మూడు నెలలలో క్వింటాలు మొక్కజొన్న ధరలు రూ. 1350-1450 వరకు ఉండవచ్చునని అంచనా వేయబడినది. దీని ప్రకారం రైతులు అమ్మే నిర్ణయం తిసుకోగలరు.

పెసలు ధర రాభోవు మూడు నెలల్లోక్వింటాలుకు రూ. 4300/- నుండి రు.4500/- వరకు ఉండవచ్చు

**భారతదేశములో అపరాలు ఉత్పత్తి 2016-17 సంవత్సరములో రికార్డు స్థాయిలో దాదాపుగా 22.13 మిలియన్ టన్నులు పండింది. ప్రస్తుత సంవత్సరము 2017-18 లో దీని విస్తీరణం 13 మిలియన్ హెక్టార్లు ఉండగా, ఆంధ్ర ప్రదేశ్ లో పెసర విస్తీరణం సాదారణం కన్నా తక్కువగా ఉన్నది. గత సంవత్సరములో ఉత్పత్తి ఎక్కువగా ఉండటముతో ఈ సంవత్సరము పెసలు ధరలపై ప్రభావం చూపుతుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని తాండూరు మార్కెట్లోని గత 17 సంవత్సరములు మోడల్ ధరలు ఆర్థిక విశ్లేషణ మరియు, మార్కెట్ సర్వే ప్రకారం క్వింటాలు పెసలు ధరలు రాభోవు మూడు నెలల్లో రూ. 4300/- నుండి రు. 4700/- వరకు ఉండవచ్చునని అంచనా వేయడమైనది . దీని ప్రకారం రైతులు తగు నిర్ణయం తీసుకోగలరు.**